# ఆర్మీ సేవలకు హ్యాట్సాఫ్ చెప్పిన రైతులు



హాలియా, మేజర్‌న్యూస్ : ఇబ్రహీంపేట ఐకెపి సెంటర్ దగ్గర రైతులు ఆరబోసిన వరిధాన్యం. మంగళవారం సాయంత్రం అకాల వర్షం కారణంగా తడుస్తున్న ధాన్యాన్ని చూసి చలించి మానవత్వంతో ఆర్మీ వారు ఆ దారిలో వెళ్తూ వారి యొక్క వాహనాన్ని ఆపి, మరీ రైతులకు వరి ధాన్యం తడవకుండా టార్పలిన్ కప్పి సహాయ సహకారాలు అందించుట జరిగింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 16, ఏప్రిల్ 2025 పేజీలు - 8


# ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, కౌమార బాలికలకు పౌష్టికాహార పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాలో ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్‌కు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం జిల్లాలోని కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో జాతీయ ఆహార భద్రత చట్టం -2013 అమలు తీరును వివిధ సంస్థలలో పరిశీలించిన అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్‌ను నల్గొండలోని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పట్ల పేద ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, దీనివల్ల వారికి పూర్తిగా ఆహార భద్రత అందుతున్నదని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సన్న బియ్యంతో భోజనం, పప్పు, బాలామృతం, గుడ్డు, పాలతో పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని,

మిగతా 2లో



# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి

## - కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి తాగునీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోవు మే, జూన్ మాసాలు వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం గ్రామాలలో ప్రజలతో సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వెల్స్ ను, హైర్ బోర్ వేల్‌ను ముందుగానే 2 ఆల్టర్నేట్ ఏర్పాటు చేసుకొని అవసరాన్ని బట్టి బోర్లు వేసి మోటర్లు ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ద్వారా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని

మిగతా 2లో

# సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



వివరాలు 3లో

# సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సిఎల్పీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ శంషా బాద్‌లోని నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పుష్పా గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సిఎల్పీ సమావేశంలో ప్రజా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకొని వెళ్లాలని అన్నారు. సన్నబియ్యం పథకం, భూభారతి పోర్టల్‌తో పాటు పలువురికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు చెక్కులను అందజేసారు. దీంతో పాటు మరికొన్ని అంశాలను చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

# అనాథ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధాశ్రమంలో పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్.యస్.రావు పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జన్మదినం జరుపుకుంటున్న ఫౌండేషన్ సభ్యులు హైద్రాబాద్ వాసి మిట్టపల్లి వెంకటేశ్వర్లు సహకారంతో అల్పాహారం, అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్.యస్.రావు మాట్లాడుతూ పుట్టినరోజు ఇలా జరుపుకోవడం అభినందనీయం దాతకు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి నరసింహారావు కాంతామణి దంపతులు, ఆశ్రమ సిబ్బంది జ్యోతి, పలువురు పాల్గొన్నారు.

# వృద్ధుల వద్దకే సన్న బియ్యం



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలో డీలర్ పలస శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం వృద్ధులు లేవలేని వారి వద్దకు వెళ్లి మానవతా దృక్పథంతో డీలర్ వృద్ధులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. మా యొక్క పరిస్థితి గమనించి మా వద్దకే వచ్చి రేషన్ కార్డులో ఒక్కరే ఉన్న వృద్ధులకు ఒక్కరికి 35 కేజీల సన్న బియ్యం ఇచ్చారని తెలిపారు. బియ్యం కొనలేని పేదవాళ్లకు ఈ సన్న బియ్యం పథకం ఒక వరం అని అన్నారు. వృద్ధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బాలు నాయక్‌కు, డీలర్ పలస శంకరయ్య గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో డీలర్, రేషన్ కార్డు లబ్ధిదారులు (వృద్ధులు)ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

## తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ (డబ్ల్యూ ఎఫ్‌పీసి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తేమ, నాణ్యత ప్రమాణాలు, తాలు శాతంలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లర్ల దగ్గర ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జాల్ తండా, సోమ్లాతండా, బక్క హేమ్లా తండా, టీక్య తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దాత కట్టంగూర్ తహసిల్దార్ ప్రసాద్ నాయక్ ఆర్థిక సాయంతో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల్లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గిరిజన ఉద్యోగులు, నాయకులు చేయూతనందివ్వాలని కోరారు. రానున్న విద్యా సంవత్సరంలో తండాల్లోని పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు, షూ, బెల్టులతో పాటు పాఠశాల అభివృద్ధిలో ప్రతి గిరిజన ప్రభుత్వ ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. తన సొంత ఖర్చులతో జాల్ తండా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించిన దాత తహసిల్దార్ దేశ్య నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, కాంగ్రెస్



పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ శంకర్ నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుణగంటి శ్రీనివాస్, సామ ఇంద్రారెడ్డి, మన్నెం శ్రీదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడి టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

అంతేకాక తృణధాన్యాలతో లడ్డూలను ప్రత్యేకంగా తయారు చేయించి గర్భిణీ స్త్రీలు, కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడకుండా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దీంతోపాటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యాన్ని వినియోగిస్తున్నామని, అంతేకాక రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహా లలో సైతం సన్నబియ్యంతో వారికి భోజనాన్ని అందిస్తున్నామని ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలి పారు. దీంతో పేద ప్రజలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలో ముఖ్యంగా దేవరకొండ ప్రాంతంలో మాత శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల వాటిని తగ్గించేందుకుగాను ప్రత్యేక దృష్టిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకుగాను అక్కడి ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడి క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవడం, పరీక్షలు చేయించుకోవడం, డాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఆరోగ్యంగా ఉండే పిల్లలు పుట్టేందుకు చర్యలు తీసుకోవడం, బిడ్డ పుట్టిన తర్వాత ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా తీసుకున్న చర్యల వల్ల శిశు మరణాల శాతాన్ని తగ్గించామని, మాతృమరణాలు లేకుండా చేశామని చెప్పా రు. అలాగే దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో వంద పడకలు ఉన్నప్పటికీ, ప్రతి రోజు 180 మంది వరకు ఓపి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని 200 పడకల స్థాయి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల టీబి కేసులను తగ్గించ డంలో పురోగతి ఉందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పాఠశాల, వసతి గృహాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీల ప్రకారం మెనూలోని అంశాలకు తగ్గట్టుగానే భోజనం పెడుతున్నామని, పెంచిన డైట్ చార్జీల వల్ల భోజనం నాణ్యత పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆహార కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మాట్లాడుతూ చౌక ధర దుకాణాలలో ఫిర్యాదులను తెలియ జేసేందుకు ఫిర్యాదుల పెట్టను ఏర్పాటు చేయాలని, అలాగే నోడల్ అధికారుల నంబర్లను చౌక ధర దుకాణాలలో ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలలో పెద్ద సైజు పాల ప్యాకెట్లు ఇస్తున్నారని, దీనివల్ల ఒకరి కోసం పాల ప్యాకెట్లు ఓపెన్ చేయటం వల్ల వృధా అవుతున్నాయని, అలా కాకుండా చిన్న పాల ప్యాకెట్లు సరఫరా చేసే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని, ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి విష్ణు, దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే పల్లె నిద్ర చేసి గ్రామాలలో తిరిగి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ పూరి గుడిసె, పై కప్పు సరిగ్గా లేని అర్హులైన నిరు పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించించారు. ఎటువంటి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్వహించాలని ఎల్–1, ఎల్–2,ఎల్–3 జాబితాలోని కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. అప్లై చేసుకున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో లోతుగా పరిశీలించాలన్నారు. అట్టి లబ్ధిదారుల జాబితా కమిటీ ఆమోదం తదుపరి సంబంధిత స్పెషల్ ఆఫీసర్ వెరిఫికేషన్ చేసి ఎల్–1 ద్వారా ఆలేరు, భువనగిరి శాసన సభ్యుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత ఇంచార్జ్ శాఖ మంత్రి అనుమతితో అందజేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రెవెన్యూ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్నారు. ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసిన ఈ యాక్ట్ ను ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 నుండి 30 వరకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రజెం టేషన్, కర పత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సమావే శాలు నిర్వహించి, ప్రజల యొక్క భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు. రెవిన్యూ సిబ్బంది, అధికారులు భూభారతి కార్యక్రమంలో నిమగ్నమై ప్రజలకు భూ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం సంబంధిత తాసిల్దార్లతో పెండింగ్ ఉన్న రేషన్ కార్డులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటివి మీసేవ ద్వారా వచ్చినవి ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా దరఖాస్తుదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన ప్రతి లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో, మున్సిపాలిటీ లలో దరఖాస్తులు అందజేయాలని, దరఖాస్తు లేని లబ్ధిదారునికి సంబంధిత అధికారులు ఫోన్ చేసి దరఖాస్తు సమర్పించాలని లేనిచో రాయితీ వర్తింపజేయని సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, ఎస్.ఈ ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఈ.ఈ కరుణాకర్, జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, హౌసింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పిల్లల ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ, అన్నారు. మంగళవారం పట్టణ ంలోని 28వ వార్డులో అంగన్‌వాడి కేంద్రం నందిపహడ్ –2 పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మ గర్భిణీలు, బాలింతలు, మహిళలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిఎంసి బక్కయ్య, సివో వెంకటేశ్వర్లు, సరిత, ఏఎన్‌ఎం సంధ్య, ఆశా కార్యకర్త నాగమణి, అంగన్‌వాడి టీచర్‌లు శేషమణి, నాగమణి, ఆయా కరుణ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు పండుగలా తరలిరావాలి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రజలు పండుగలా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి మండలంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభకు ప్రజలు ఊర్లకు ఊర్లు కదిలి వచ్చి పండుగలా జరిపేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాదయాత్రలు, సైకిల్, బైక్ ర్యాలీతో పాటు ఎడ్లబండ్లతో వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభం నుంచి అత్యంత తక్కువ కాలంలో ఎక్కువ సభలు పెట్టి విజయవంతం చేయడంలో బిఆర్ఎస్ గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుందన్నారు. పార్టీ ఆవిర్భావం సమయంలో అప్పటి టిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు చంద్రబాబుతో పాటు సీమాంధ్ర నేతలు ఎన్నో కుట్రలు చేశారని వాటన్నింటిని తట్టుకుని నిలబడి ముందుకు సాగిందని చెప్పారు. టిఆర్ఎస్‌ను దెబ్బ తీసేందుకు ముందుగా హైదరాబాద్‌లో ఎన్నికలు, తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టి తెలంగాణ ప్రభావం లేదని చెప్పే కుట్రలు చేశారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు బాటలో ఉంటున్నదని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ మీటింగ్ పెట్టారని ప్రజలు స్వచ్ఛందంగా కోరుతున్నారని కాంగ్రెస్‌కు ఓటు వేసిన వాళ్లే తిరిగి కాంగ్రెస్‌ను గద్దె దింపాలని అడుగుతున్నారని అన్నారు. ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ చట్టంలోని నిబంధనలు పాటిస్తే ప్రతిఘటిస్తాం




చింతలపాలెం,మేజర్‌న్యూస్‌: సంక్షేమ చట్టంలోని నిబంధనలను మారిస్తే ప్రతిఘటిస్తామని ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాల్గవ మహాసభలు మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. మహాసభల సందర్భంగా గ్రామంలో భారీగా కార్మిక ర్యాలీ నిర్వహించి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలోని నిబంధనలను ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేస్తున్నారని, నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. సభ్యుల సభ్యత్వం నమోదు, గుర్తింపుకార్డులు, రెన్యువల్, ప్రమాద నష్టపరిహారంతో పటు 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, వలస కార్మికులకు దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలన్నారు. సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కార్మికులకు మరిన్ని సమరశీల పోరాటరాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల జెండాను మారుడి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు లతీఫ్, కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చింత్రియాల రవి, జియాలుద్దీన్, కార్మిక సంఘం నాయకులు జెట్టి ప్రసాద్, బాలశౌరి, షేక్ హుస్సేన్,విద్యాచారి, యడవల్లి వెంకటేశ్వర్లు, సైదులు, కర్ల కాంతారావు, రేవూరి సత్యం పాల్గొన్నారు.

# ఆకాల వర్షం.. అన్నదాతకు అపార సష్టం

## వడగండ్ల వానతో భారీగా పంట నష్టం

## కన్నీరు మున్నీరు అవుతున్న రైతులు

## చేతికి వచ్చిన పంట

## చేజారిపోయిందంటూ ఆవేదన

## వడగండ్ల వానతో రైతన్నకు కడగండ్లు



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగళ్ల వానలు అన్నదాతలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. చేతికి అందివచ్చిన పంట నేలపాలవుతోంది. కోతకు వచ్చిన పంటను వడగండ్ల వాన దెబ్బతీసింది. ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షాలకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివారులో ఉన్న దాదాపు 20 ఎకరాల వరకు పూర్తిగా పంట నష్టం జరిగింది. దీంతో రైతులు చేతికి వచ్చిన పంట చేజారిపోయిందని కన్నీరుమున్నీరు అవుతున్నారు. అప్పు తెచ్చి పండించిన పంట నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మమ్ములను ఆదుకోవాలని లేని యెడల చావే మాకు శరణ్యం అవుతుందని బరువెక్కిన గుండెతో వేడుకుంటున్నారు. వెంటనే స్థానిక వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి మమ్ములను ఆదుకోవాలని బాధిత రైతులు వర్రె మల్లయ్య, లింగమ్మ, రాజు, వేల్పుల యాదగిరి, లింగయ్య, లింగయ్య, పెద్దులు రైతులు కోరుతున్నారు.

# మోటర్ సైకిళ్ల దొంగల అరెస్టు



## ఎస్ఐ మధు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం గుర్రంపోడు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆరెగూడెం శివారులో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలోని హుండీ చోరీకి గురైందని అదే గ్రామానికి చెందిన మారం రాంరెడ్డి ఈనెల 14న పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై మధు తన సిబ్బందితో ఈనెల 15న మంగళవారం ఉదయం ఆమలూరు స్టేజి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా నలుగురు వ్యక్తులు మూడు నెంబర్ ప్లేట్ లేని మోటర్ సైకిళ్ళతో (2 స్పెండర్ ప్లస్,1 స్పెండర్) అనుమానాస్పదంగా కనిపించగా పట్టుకొని వారిని విచారించారు.మూడు మోటర్ సైకిళ్లను చోరీ చేయడంతో పాటు, తిరుమలనాథ స్వామి ఆలయంలో పలుమార్లు హుండీ నుండి నగదును దోచుకెళ్ళినట్టు ఒప్పుకున్నారు. నేరాన్ని ఒప్పుకున్న వారిలో గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన మామిడి వెంకటేష్(21), కొత్ర సాయి(20),వీరితో పాటు మరో ఇద్దరు మైనర్లు ఉన్నారు. నిందితుల నుండి 3 మోటర్ సైకిళ్లతో పాటు, రూ.3000నగదును రికవరీ చేశారు.రికవరీ చేసిన మొత్తం సొత్తు రూ.లక్షా యాభై మూడు వేల విలువ ఉంటుందని ఎస్సై మధు తెలిపారు.కేసును ఛేదించిన ఎస్సై మధు,కానిస్టేబుళ్లు కావలి నరసింహ, నాగరాజు, సత్యనారాయణ, సైదులుని దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక అభినందించారు.

# సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎంపి చామల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులు సోషల్ మీడియా సైనికులే అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు పెద్ద అంబర్ పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారికి దిశా నిర్దేశం చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, 500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ఇలా పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, పనిచేసిన ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు, సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కంకణబబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షునిగా ఇరుకుల సురక్షితం గుప్తా



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ ః మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల సమావేశం మంగళవారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తిరందాసు ధనుంజయ అధ్యక్షతన ఎన్నికలను నిర్వహించారు. మండల అధ్యక్షునిగా ఇరుకుల సురక్షితం గుప్తా, ప్రధాన కార్యదర్శిగా జింకల లింగ స్వామి, ఉపాధ్యక్షులుగా రాము, కోశాధికారిగా తేలుకుంట్ల భాస్కర్ గుప్తా లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. అలాగే మండల అడ్వైజర్‌గా గట్టు జగన్నాథం గుప్తా ఎన్నికైన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వీరమల్ల ఓంకార్ గుప్తా, ఈసీ మెంబర్ నర్సింహ్మా, చౌటుప్పల్ మండల ప్రెసిడెంట్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

సూర్య



# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

## - పల్లా దేవేందర్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభకు బీరకాయల మల్లేష్, చేరాల లింగయ్య, పబ్బల శ్రీరాములు గార్లు అధ్యక్షా వర్గంగా వ్యవహరించారు. ముందుగా మహాసభ సందర్భం గా ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం పల్లా దేవేందర్ రెడ్డి మహా సభను ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్‌మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ నెల 21,22 తేదీలలో రంగారెడ్డి



జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజిలేనీ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగాలని అన్నారు. ఈ మహాసభ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్య నారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళేం కృష్ణ, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు బీరకాయల మల్లేష్, గానబోయిన వెంకటేష్, గోపగాని రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం కొల్లూరి మల్లేష్, బోళ్ల శ్రీనివాస్, బోట్ల జహంగీర్, బోట్ల శ్రీను, వంగపల్లి నర్సింహా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చేరాల లింగయ్య, పబ్బల రాజు, ముక్కెర్ల కొమురయ్య, కందుకూరి దుర్యోధన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవ చేయడమే కాదు...

## రైతుల గోస తీర్చే దేవుళ్ళు అంటూ ఆనందం వ్యక్తం చేశారు

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

## కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : వడగండ్ల వానల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మౌలిక వసతులు లేవని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర రైతులకు రుణమాఫీ కూడా సరిగ్గా జరగలేదని రైతు భరోసా కూడా పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. ఫసల్ బీమాను అమలు చేయాలని లో వోల్టేజి సమస్య లేకుండా చూడాలని ధర్మారెడ్డి పల్లె కాల్వను పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిరియాల వెంకన్న, చిక్కిలం మెట్ల అశోక్, మాస శ్రీనివాస్, గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోపతండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు భూక్య నవీన్, అనితలవివాహ మహోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మండల సీనియర్ నాయకుడు దారమళ్ళ వెంకన్న (కండక్టర్), మాజీ సర్పంచ్ పెరుగు ఉపేందర్, పెరుగు రమేషా, గోపతండ గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు బోజ్యా (బాబు), డాక్టర్ శ్రీను, దేవదానం, యువ నాయకులు భూక్య నాగు, గుగులోతు భగవాన్, గుగులోతు వినోద్, భూక్య నరేష్, సుధాకర్ పాల్గొన్నారు.



## ఈనెల 27న జరిగే

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మందడి సోమిరెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 27న వరంగల్లులో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మందడి సోమిరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ అహర్నిశలు కృషి చేశాడని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేదలకు, రైతులకు, వికలాంగులకు,యువతకు అనేక విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలని, దీనికై ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగుళ్ల వెంకన్న, సురేందర్, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి జిల్లా అధ్యక్షునిగా పబ్బాల రాజు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం మీటింగ్‌లో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఏఐటీయూసీ రాష్ట్ర భవన నిర్మాణ సంస్థ అధ్యక్షుడు పైల్ల దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుల ఆధ్వ ర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎం.డి.ఇమ్రాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక సంజీవ, జిల్లా అధ్యక్షులుగా పబ్బాల రాజు, వంశరాజ్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా చేర్యాల లింగయ్య, కందుకూరి సుదర్శన్, దాసరి లక్ష్మణ్‌లు ప్రధాన కార్యదర్శులుగా బాహుపేట వెంకటయ్య, గిరబోయిన స్వామిలు కోశాధికారి కాలే మల్లేష్‌లను మూటకొండూర్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 20,61,795.

# గావ్ చలో - ఘర్ చలో



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కప్రాయపల్లి గ్రామంలో మంగళవారము గావ్ ఛలో-ఘర్ ఛలో కార్యక్రమాన్ని బిజెపి మండల కార్యదర్శి గంగాదేవి విజయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా చెరువుల సందర్శన, దేవాలయ సందర్శన, గ్రామంలోని వాడలను సందర్శించి, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. గంగాదేవి విజయ్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో బిజెపి ప్రభుతం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలిసేలా గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రజలకు వివరించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ చిక్క కృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బసవయ్య, గావ్ ఛలో-ఘర్ ఛలో మండల కన్వీనర్ నోముల గణేష్, గ్రామ బూత్ అధ్యక్షుడు మక్తాల వెంకటస్వామి, మేకల రవీందర్ రెడ్డి, గంగాదేవి జంగయ్య, మక్తాల లంబోధర్, గంగాదేవి సుభాష్, గంగాదేవి బాల గణేష్ (బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని పిఏసిఎస్ చైర్మన్ జట్టుకొండ సత్యనారాయణ కోరారు. పిఏసిఎస్ రాయినిగూడెం ఆధ్వర్యంలో మంగళవారం మండలం లోని కీతవారిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మండల తహసీల్ధార్ బండ కవితతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రానికి నాణ్యమెన ధాన్యాన్ని తీసుకవచ్చి మద్దతు ధరతో పాటు రూ. 500ల బోనస్ పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో వనజ, ఏఈవో రియాజ్, పిఏసిఎస్ డైరక్టర్లు వీరస్వామి, మంగళగిరి కృష్ణ, పెమ్మగాని వెంకటేశ్వర్లు, కడప రజిత, సుకన్య,పోటు నాగేశ్వరరావు, బొల్లేపల్లి రామనాథం, సీఈవో కనకయ్య, దొంగరి శ్రీనివాస్, పాలెల్లి అంజయ్య, నకిరేకంటి సాయిలు, మండల కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు,గుండు రామాంజీగౌడ్, ముత్తినేని సురేష్, బాల్ధూరి సందీప్, ముత్తినేని సుబ్బయ్య, మంగళగిరి నాగరాజు, పొర్ల వెంకటే శ్వర్లు, గుండు సైదయ్య, జుట్టుకొండ అంజయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, షైదా,హుస్సేన్, సైదులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఎఫ్ఎస్‌సిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పరిచిన వ్యవసాయ కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని అమ్మి మద్ధతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, డిసిసిబి డైరెక్టర్ చైర్మెన్ గుడిపాటి సైదులు, మార్కెట్



వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, ఏశమల్ల వెంకన్న, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, డైరెక్టర్ భిక్షంరెడ్డి, గౌతమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జటంగి అనిత లింగయ్య, కలకోట మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జటంగి మహేందర్, బండారు సావిత్రమ్మ, ప్రవీణ్, కార్యకర్తలు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని జై కేసారం గ్రామంలో నాబార్డు వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పబ్బు రాజుగౌడ్, చెన్నగోని అంజయ్య, బోయ దేవేందర్, శేఖర్‌రెడ్డి, మందుల శ్రీశైలం, కోర్పురి సైదులు, యమున, యాదగిరి,భూపాల్‌రెడ్డి, పిఏసిఎస్ డైరక్టర్లు నాగరాజు,వెంకట్, శ్రీకాంత్, చంద్రకళ, సంజీవరెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

# ప్రపంచ చరిత్రలో మేడే ఎంతో ప్రత్యేకమైనది

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రపంచ చరిత్రలో మేడే ఎంతో ప్రత్యేకమైనదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మేడే నిర్వహణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి సుందరమైన అన్ని అంశాలు కార్మికుడి శ్రమ చేతనే సృష్టించబడినవని గుర్తించాలన్నారు. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. కార్మికుల హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందుబాటులో లేకుండా చేస్తుందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌ల పేరిట కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా మార్పులు చేస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్మిక,వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ పార్టీ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. ఐక్యమత్యంలో కార్మికులు హక్కులు సాధించగలుగుతారని గుర్తించా లన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ, జక్కుల శ్రీను,ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లావుల ఉమా, చక్రాల స్టాలిన్, జడ వెంకన్న, చెన్నగాని సైదులు, యల్లావుల సురేందర్, నలమాద వెంకటేశ్వర్లు, జక్కుల రమణ పాల్గొన్నారు.

# అర్హులైనే వారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వల్లపుదాసు కృష్ణగౌడ్, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డుకు చెందిన యల్లావుల లింగయ్యకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో సిఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ. 60 వేల విలువగల చెక్కును మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులు అందరికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించడం పట్ల లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలసంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# లక్షలాది మంది రైతుల ఖాతాలలో జమకానీ రైతుభరోసా నిధులు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి రైతులందరికి రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ చేస్తామని చెప్పి చాలా రోజులు అవుతున్నా లక్షలాది మంది రైతుల ఖాతాలలో నేటికి కూడా రైతుభరోసా నిధులు జమకాలేదని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల విషయంలో ప్రభుత్వం చె ప్పిన దానికి పొంతన లేకుండా పోయిందని, ఏ ఒక్క మాట కూడా కరెక్ట్‌గా ఉండటం లేదన్నారు. రైతు రుణమాణీ విషయంలో అందరి రైతులకు నేటికి కూడా రుణమాఫీ చేయకుండా రుణమాఫీ చేశామని, పూర్తి అయిందని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఓట్ల కోసం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని, రైతురుణ మాఫీని మిగిలిన రైతులకు కూడా ఇచ్చి రైతు భరోసాను రైతులందరి ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, షేక్ న బీసాహెబ్,ఈద సైదులు, షేక్ పీరసాహెబ్, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, పాలేల్లి సైదులు, శేషమ్మ, సాంబయ్య, నందిపాటి కాశయ్య, తాళ్ల తిరపయ్య, మెండె వెంకటేశ్వర్లు, లింగరాజు, ముండ్ల కోటయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

# అమ్మానాన్న ఆశ్రమాన్ని సందర్శించిన సినీ నటులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని అమ్మ నాన్న ఆశ్రమాన్ని సినీ,హస్య నటులు, మాజీ మంత్రి బాబుమోహన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అనాథలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో అనాథలకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని, ఆశ్రమంలో సేవతో పాటు భక్తిభావం చాలా ఉందన్నారు. ఆశ్రమంలో 600 మందికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు వారికి ఆశ్రమ నిర్వాహకులు చేస్తున్న సేవలు చాలా గొప్పవన్నారు. పవన్‌బాబు మోహన్ ట్రస్ట్‌ను తన కుమారుడి పేరు మీద ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్టు ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు,నిరుపేదలకు, నిరుద్యోగ యువతకు విద్యా,వైద్యంతో పాటు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. తన కుమారుడు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఆత్మపరిశీలన చేసుకుని వాహనాలు నడపాలని కోరారు. అమ్మా నాన్న ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు గట్టు శంకర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విరాహత్ ఆలీరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాది తరలిరావాలి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు,బిఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆకారపు సైదులు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ఎన్నో అభివృది సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామం నుండి పట్టణం వరకు చేసిన అభివృద్ధి పనులతో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. బిఆర్ఎస్ హాయాంలో రైతులను కన్నబిడ్డలుగా చూసుకుని వారి అభ్యున్నతికి పాటుపడితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ప్రజలంతా స్వచ్ఛంధంగా వరంగల్ సభకు తరలిరవాలన్నారు.

**సంస్థాన్‌నారాయణపురం :** ఏప్రిల్ 27 వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ భహిరంగా సభను విజయవంతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వేములవాడ లక్ష్మీనర్సింహ్మా ఆలయ నుండి యాదాద్రి లక్ష్మీ నర్సింహ్మాస్వామి వరకు చేపట్టిన పాదయాత్రకు నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం గ్రామం నుండి బయాలుదేరిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి విద్యాసాగర్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, నాయకులు మన్నె చిత్రసేనారెడ్డి, సిద్దగోని శ్రీను, బోయ శ్రీరామ్, నలపరాజు రమేష్, మహేందర్, ఫర్హాన్, పగిళ్ల శ్రీకాంత్, తరుణ్ నాయక్, పాల్గోన్నారు.

# రైతును పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : గత రెండు రోజుల క్రితం మండలంలోని అవంతిపురం పరిధిలోని సూర్యతేజ రైస్‌మిల్ నందు జరిగిన వివాదంలో గాయపడిన బాదలాపురం గ్రామానికి చెందిన రైతు శివనేని నాగరాజు బాలాజీ హాస్పటల్ నందు చికిత్స పొందుతుండగా మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. నాగరాజుకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పటల్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## 12వ రోజు విజయవంతంగా కొనసాగుతున్న జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పాదయాత్ర బాచుపల్లి సాయి నగర్ 21వ డివిజన్లో విజయవంతంగా కొనసాగుతోంది. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరిగింది. ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది. రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలల్లో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచం రమ, రజక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నవ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయక వ్యక్తులకు వైశ్య అచీవర్స్ అవార్డ్స్

అమీర్ పేట,మేజర్ న్యూస్: వివిధ రంగాల్లో విశేష కృషితో పాటు తమ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న స్ఫూర్తిదాయక వ్యక్తిత్వాలను వైశ్య అచీవర్స్ అవార్డ్స్‌తో గౌరవించనున్నట్లు సంస్థ యాజమాన్యం ప్రకటించింది.వైశ్య అచీవర్స్ అవార్డ్స్ విభిన్న రంగాల్లో ఉన్నత స్థాయిని చేరుకోవడమే కాకుండా సమాజహితం కోసం వినూత్న కార్యక్రమాలను చేపడుతున్న వారికి అద్భుత వేదికను అందించనుంది.ఈ అవార్డు పొందిన వ్యక్తులు లేదా సంస్థలు భవిష్యత్తు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం, మార్కెటింగ్, తమను తాము, వారి బ్రాండ్‌ను ఉన్నత స్థాయికి చేరుకునేలా బ్రాండింగ్ చేయడం వంటివి అదనపు ప్రయోజనాలను పొందుతారని అవార్డ్స్ కమిటీ వెల్లడించింది.ఈ విషయమై కమిటీ సభ్యులు మాట్లాడుతూ అవార్డులను సామాజికంగా విద్య,వైద్యం,సినిమా,క్రీడలు, వ్యాపారం,టెక్నాలజీ,ఇన్నోవేషన్,సామాజిక సేవ వంటి 18 విభిన్న విభాగాలకు చెందిన అంశాల్లో ప్రదానం చేయనున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా భవిష్యత్ ఆవిష్కర్తగా ( ఇన్నోవేటర్ ఆఫ్ టుమారో) ప్రత్యేక జ్యూరీ అవార్డును సైతం అందిస్తున్నామన్నారు.అవార్డుల విభాగాల్లో భాగంగా..లెగసీ – లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, లైఫ్ సేవర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్, విశ్వకర్మ అవార్డు – విజనరీ ఇన్ఫ్రా లీడర్ ఆఫ్ ఇయర్, ఇన్నోవేషన్ అవార్డు,మాస్టరీ అవార్డు,టార్చ్ బేరర్ అవార్డు, ట్రైల్‌బ్లేజర్ అవార్డు,ఎన్ఆర్ఐ బీకాన్ అవార్డు,యంగ్ స్టార్ ప్రాడిజీ అవార్డు,ఏఐ నెక్సస్ అవార్డు, కర్మ యోధ అవార్డు,గురు బ్రహ్మ అవార్డు, చిత్రగుప్త అవార్డు,గ్లోబల్ ఐకాన్ అవార్డు, కథా నాయక్/కథా నాయకి,ఛాంపియన్ అవార్డు,టెక్ అవార్డు,ఎన్జీఓ ఇంపాక్ట్ అవార్డులను అందించనున్నామని వెల్లడించారు.



వైశ్య అచీవర్స్ అవార్డ్స్ 2025 కమిటీ...

కమిటీ చైర్మనుగా వాసవి బిజినెస్ గ్రూప్ వ్యవస్థాపకుడు మాదిపడిగే రాజు,బోర్డు డైరెక్టర్లుగా ఎస్ఆర్ఎస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మేడా నరేష్,సీజన్స్ హాస్పిటల్ వ్యవస్థాపకురాలు డీఆర్.జగన్నాథ్ జైనా, బేగంపేటలోని స్మైల్ మైల్స్ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణి గుడుగుంట్ల,ఎస్కేపీ అడ్వైజరీ గ్రూప్ సీఈఓ పబ్బిసెట్టి శివ కుమార్,డైరెక్టర్ నీమాక్స్ గ్రూప్ డాక్టర్ నీలిమ వేముల, వజ్ర ఈవెంట్స్ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్, మెడుసా ఫ్యాషన్ కో, ఫెసిల్ ఇంగ్లీష్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు సంతోష్ చెగు, సృజన్ జ్యువెల్లర్స్ వ్యవస్థాపకులు కోలిపర రవి కుమార్,ఐఎన్డీవైయుజీ కోల్డ్–ప్రెస్డ్ ఆయిల్స్,నేచురల్ ప్రొడక్ట్స్ వ్యవస్థాపకులు యెలోజ్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ పోలిస్టిక్ ఆసుపత్రి సహకారంతో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వయోవృద్ధులు వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఒక వైద్యులు, ఇద్దరు నర్సులు, ఒక కోఆర్డినేటర్ ఆసుపత్రి తరఫున వైద్య పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. పాపారావు ఈ వైద్య శిబిరానికి పూర్తి సహకారం అందించారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చుడిబజార్ బల్దియా కార్యాలయంవద్దగల డా. అంబేద్కర్ విగ్రహానికి డా. ప్రేమ్‌ప్రకాష్ శర్మ,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఓంప్రకాష్ సింగ్,బజరంగ్ గోప్,చంద్రశేఖర్,అర్జున్ తదితరులు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్,పెన్నులను ఆయన పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జి. లక్ష్మీనారాయణ,ఎం.మహేష్‌బాబు,రమేష్ చౌగ్లే,ఎం. ప్రేమ్‌కుమార్,సి. బాబు,ఎం. దర్శన్, సి.శ్రీను, వై.ఏశ్వంత్‌కుమార్,ఏ.రాజు, యాదగిరి,సి.సత్యనారాయణ తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.



## దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26 వార్డ్ ప్రశాంతి నగర్ లోని గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజ్, పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. కొలన్ శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళి సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, బాలకృష్ణ, అల్లాడి మహేష్, మేకల బాలకృష్ణ, కాలనీవాసులు ఎన్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్ లను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వాన శుభ పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ రఘూవేంద్ర రావు, శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల 17వ నుంచి 21వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# ప్రభావవంతమైన నాయకత్వంపై కార్యశాల

## ఎంబీఏ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్న పరిశ్రమ నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, తమ ఎంబీఏ విద్యార్థుల కోసం ప్రభావంతమైన నాయకత్వం (ఎఫెక్టివ్ లీడర్ షిప్)పై పరివర్తన కలిగించే మూడు రోజుల అనుభవపూర్వక కార్యశాలను ఇటీవల విజయవంతంగా నిర్వహించింది. విశ్లేషణాత్మక, అనుభవపూర్వక అభ్యాస పద్ధతుల ద్వారా విద్యార్థుల నాయకత్వ సామర్థ్యాలను మరింతగా పెంచడం ఈ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యం. పాఠ్యాంశాలు, వాస్తవ ప్రపంచంలో జరుగుతున్నది- రెండింటిపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ కార్యశాల స్వీయ-అవగాహన సాధనాలు, భావోద్వేగ మేధస్సు శిక్షణ, నాయకత్వ శైలి విశ్లేషణ, ముఖాముఖి అనుకరణలు, సినిమాటిక్ కేస్ స్టడీస్ లను అందించింది. నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిపై లోతైన అవగాహనను పెంపొందించేలా దీనిని రూపొందించారు. స్వీయ అవగాహన, వ్యక్తిత్వ అంతర్దృష్టులను పెంపొందించేలా ఎంబీటీఐ, బిగ్ ఫైవ్ పర్సనాలిటీ టెస్ట్, జోహారీ విండో, ఎడ్గార్ స్కీన్ కెరీర్ యాంకర్స్ వంటివి విద్యార్థులు వారి ప్రధాన లక్షణాలను, ప్రేరణాత్మక అంశాలను అన్వేషించడానికి వీలు కల్పించాయి.

భావోద్వేగ మేధస్సు అభివృద్ధి కోసం స్వీయ అవగాహన, భావోద్వేగ నియంత్రణ, సానుభూతి తో కూడిన నాయకత్వంపై కేంద్రీకృత సెషన్ లు, ఇంటరాక్టివ్ కేస్ స్టడీస్ అందించారు. నాయకత్వ శైలి అన్వేషణ కోసం డేనియల్ గోల్మాన్ ఆరు




నాయకత్వ శైలులతో కూడిన ఫ్రేమ్ వర్క్ ను ఉపయోగించి, రోల్ ప్లేలు, ఆడియో విజువల్ వ్యాయామాలు, దృశ్య ఆధారిత అభ్యాసం ద్వారా వారి ప్రత్యేకమైన నాయకత్వ విధానాన్ని కనుగొన్నారు.

సినిమా ఆధారిత అభ్యాసం ద్వారా, చక్ దే ఇండియా, మైదాన్ వంటి చిత్రాలను ప్రదర్శించి, నిజ జీవిత ప్రేరేపిత కథనాలలో చిత్రీకరించిన నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి, వాటిని మూల్యాంకనం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. పీపాల్ హెచ్ఆర్ అసోసియేట్స్ వ్యవస్థాపకుడు పి.వి.కృష్ణారావు, ఎన్టీపీసీ మాజీ జీఎం (హెచ్ఆర్) వి.శివప్రసాద్, స్వతంత్ర కన్సల్టెంట్ వి.ఎల్.ఎన్.రావు వంటి ప్రముఖుల బృందం ఈ కార్యశాలను నిర్వహించింది. బీస్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పర్యవేక్షణలో, అధ్యాపకులు డాక్టర్ పి.నాగప్రియ, డాక్టర్ మోను సింగ్, డాక్టర్ మీరా పీతాంబరన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సామాజిక బాధ్యత, సమర్థత, ముందు చూపు గల నాయకులను రూపొందించడంలో గీతం నిబద్ధతకు ఈ కార్యశాల ఓ నిదర్శనంగా నిలుస్తుంది.

# ప్రజా (కాంగ్రెస్) ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**-కూలదొయడానికి ఆర్థిక వనరులు ఇస్తామన్న వారిపై సైతం చర్యలు తీసుకోవాలి - రాజ్యాంగాన్ని అవమానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడు -కేసు నమోదు చేయాలని కోరుతూ కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు కు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఈ నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కోత ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. తెలంగాణలో ప్రజలచే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసేలా కుట్రపూరితమైన ప్రకటనలు చేసిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు అని చెప్పారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం ఉన్నదని పేర్కొన్నారు. తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించాలి అన్నారు. ఇలాంటి ప్రకటనలు అవినీతిపరమైన నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ భాషా సమ్మాన్ యువ పురస్కారం

**- ఎంపికైన డా. గిన్నారపు ఆదినారాయణ**



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవి, రచయిత, విమర్శకుడు డా. గిన్నారపు ఆదినారాయణ కు కోల్ కత్తా లోని భారతీయ భాషా పరిషత్ 2025 సంవత్సరానికి గాను యువ పురస్కారాన్ని ప్రకటించారు. తెలుగు భాష సాహిత్య పరిశోధన, సృజనాత్మక సాహిత్య రంగంలో కృషి చేసినందుకు గాను ఈ పురస్కారాన్ని ప్రకటించడం జరిగింది. ప్రధానోత్సవం మే 01, 2025 కోల్ కత్తా లో జరుగుతుంది. ఈ మేరకు భారతీయ భాషా పరిషత్ అధ్యక్షురాలు డాక్టర్ కూసుమ్ ఖేవాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# దేశంలోనే తొలి గేర్డ్ ఎలక్ట్రిక్ మోటార్‌బైక్ తయారీ కేంద్రంగా మేటర్ కంపెనీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :వేగవంతమైన తయారీ, స్థిరమైన చలనశీలత లక్ష్యంగా భారతీయ ఇన్నోవేషన్ సంస్థ మేటర్ కంపెనీ తన తొలి అంతర్జాతీయ స్థాయి మ్యానుఫాక్చరింగ్ హబ్‌ను గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని చంగోదర్‌లో ప్రారంభించింది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ ఈ తయారీ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కేంద్రం, భారతదేశం విద్యుత్ వాహనాల రంగంలో నూతన ఒరవడిని సృష్టించే దిశగా కీలకంగా మారనుంది. ప్రపంచంలోనే తొలిసారిగా గేర్లు కలిగిన విద్యుత్ మోటార్‌బైక్ ు మేటర్ ఎరా ఉత్పత్తి ద్వారా మేటర్, స్థిరమైన భవిష్యత్తు మొబిలిటీని లక్ష్యంగా పెట్టుకుంది.

2.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించిన ఈ తయారీ కేంద్రం, ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయబడింది. ఇందులో పవర్‌ప్యాక్, పవర్‌ట్రైన్, వాహన అసెంబ్లీ లైన్లు, కఠిన పరీక్షల కోసం ప్రత్యేక టెస్ట్ ట్రాక్ కూడా ఏర్పాటు చేశారు. వర్టికల్ ఇంటిగ్రేషన్, లీన్ మానుఫ్యాక్చరింగ్ నిబంధనలపై ఆధారపడి పనిచేస్తున్న ఈ కేంద్రం అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఉత్పత్తిని నిర్ధారిస్తుంది. ప్రస్తుతం ఒకే షిఫ్ట్‌లో రోజుకు 25 వాహనాల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ కేంద్రం, దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు భవిష్యత్తులో ఏడాదికి 1,20,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించనుంది. మేటర్ ఎరా త్వరలో అనేక నగరాల్లో విక్రయానికి అందుబాటులోకి రానుంది. ఈ సదుపాయం ద్వారా మేటర్, ఎలక్ట్రిక్ వాహనాల పవర్‌ట్రైన్‌లు మరియు బ్యాటరీలలో ఆవిష్కరణను మెరుగుపరచాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం స్థిరమైన మొబిలిటీ దిశగా వేగంగా కదులుతున్నదానికి ఇది చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంకల్పబద్ధంగా మేటర్ గిర్ అడవిలో అడవి సంరక్షకులకు ఒక ఎరా మోటార్‌బైక్‌ను అందిస్తోంది. ఈ నిశ్శబ్ద, శూన్య ఉద్గార వాహనం గస్తీ సామర్థ్యాన్ని పెంచి, అడవి జీవులకు వ్యాధి వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడుతుంది. "మేక్ ఇన్ ఇండియా", "ఇన్నోవేట్ ఇన్ ఇండియా" వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా, మేటర్ తయారీ కేంద్రం వైబ్రెంట్ గుజరాత్ 2022 ఎంవోయూ కింద వచ్చే మూడు సంవత్సరాల్లో 2,000కు పైగా ఉద్యోగాలు సృష్టించనుంది. ఈ సందర్భంగా మేటర్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ మోహల్ లాల్‌భాయ్ మాట్లాడుతూ, "ఈ మార్పు సందర్భం మేటర్ మరియు భారతదేశ ఈవి వ్యవస్థకు ఒక మైలురాయి. మేము టెక్నాలజీ మరియు ఆవిష్కరణల ద్వారా మొబిలిటీని తిరిగి నిర్వచించాలన్న మా కల ఈ కేంద్రంలో ప్రతిబింబిస్తోంది" అని తెలిపారు. అలాగే వ్యవస్థాపకుడు మరియు సివోవో అరుణ్ ప్రతాప్ సింగ్ పేర్కొంటూ, "ఈ సదుపాయ ప్రారంభం మా నూతన ఆలోచనలు మరియు వినియోగదారుడిని కేంద్రంగా ఉంచిన అభివృద్ధి లక్ష్యానికి తార్కాణం. మేము 'స్వర్ణిమ్ భారత్': వారసత్వం మరియు అభివృద్ధి స్ఫూర్తిని గౌరవంగా ముందుకు తీసుకెళ్తున్నాము" అని వివరించారు.

# భారతదేశంలో మొట్టమొదటి రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన ప్రముఖ రోబోటిక్ మోకాలు సర్జన్ డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో మొట్టమొదటి (బహుశా ప్రపంచంలోనే మొట్టమొదటి) రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను కేర్ హాస్పిటల్స్లో కన్సల్టెంట్ రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జన్ మరియు ఎస్ జి ఆర్థో కేర్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి విజయవంతంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన విశేషాలను తెలియజేయటానికి మంగళవారం హైదరాబాద్లోని ప్రెస్ క్లబ్ లో ఒక సమావేశం నిర్వహించారు.

విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్స్లో అత్యంత సంక్లిష్టమైన ఈ కేసుకు విజయవంతంగా చికిత్స చేశామని డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి చెబుతూ 50 ఏళ్ల రోగికి అత్యంత సవాలుతో కూడిన వైద్య చరిత్ర ఉందన్నారు. సాంప్రదాయపరంగా చూస్తే, అటువంటి కేసులకు 18 నెలల కాలంలో పలు మార్లు శస్త్రచికిత్సలు అవసరమవుతాయి, వీటిలో ఇంప్లాంట్ తొలగింపు, వైకల్య దిద్దుబాటు చివరికి కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విధానాలు అనుసరించాల్సిన అవసరం లేకుండానే అధునాతన వెలిస్ రోబోటిక్ సిస్టమ్ను ఉపయోగించి రోగి వైకల్యాన్ని విజయవంతంగా సరిదిద్దామన్నారు. ఇప్పటికే ఉన్న ఇంప్లాంట్ను తొలగించాల్సిన అవసరం లేకుండా ఒకే ప్రక్రియలో మొత్తం మోకీలు మార్పిడిని నిర్వహించామని ఆయన చెబుతూ ఈ వినూత్న విధానం ఫలితంగా రోగి గణనీయంగా వేగంగా కోలుకోవడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి శస్త్రచికిత్స చేసిన తీరును ప్రదర్శించారు. ఆర్థోపెడిక్స్లో ఉపయోగించిన అధునాతన పద్ధతులు, రోబోటిక్ సాంకేతికత యొక్క విప్లవాత్మక ప్రభావాన్ని వివరించారు. వైద్య చికిత్స లో ఇది ఒక ముఖ్యమైన పురోగతి అని ఆయన వెల్లడిస్తూ రోబోటిక్ టెక్నాలజీ సాంప్రదాయ శస్త్రచికిత్స యొక్క పరిమితులను అధిగమించిందన్నారు. రోగి యొక్క ప్రత్యేకమైన శరీర నిర్మాణ శాస్త్రానికి అనుగుణంగా ఖచ్చితత్వంతో చికిత్స చేయటానికి ఈ విధానం తమకు వీలు కల్పించిందన్నారు.

# సమస్యల వలయంలో మునుగోడు ఆర్టీసీ బస్టాండ్...?





మునుగోడు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గం కేంద్రం అయిన మునుగోడు బస్టాండ్ పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. బస్టాండ్ ఆవరణలో టాయిలెట్స్ సరిగ్గా లేవని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దూరపు ప్రయాణికులు తిను బండారాలు లేక అవస్థలు పడుతున్నారు. ఒక్క షాప్‌లు కూడా లేదనీ విమర్శిస్తున్నారు. బస్సులు ఆగడానికి ప్లాట్ ఫామ్స్ సరిగ్గా లేవనీ అవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ఉన్న గాని ఏమి ఉపయోగకరముగా లేదని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ వెనుక ఖాళీ స్థలం చాలా ఉన్నదని అట్టి స్థలాన్ని అధికారులు ప్రజప్రతినిధులు పట్టించుకోవడం లేదనీ విమర్శలు వస్తున్నాయి.

***ఖాళీ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి గ్రామస్థుడు కంచర్ల సందీప్***

మునుగోడు బస్టాండ్ ఆవరణలో వెనుక భాగంలో ఖాళి స్థలము చాలా ఉన్నది అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి. నియోజకవర్గం కేంద్రం అయినా మునుగోడు బస్టాండ్‌ను అభివృద్ధి చేసి చుట్టూ పక్క గ్రామాల ప్రజలకు ఆర్టీసీ సేవలను అందించాలి. అలాగే మునుగోడు నుండి హైదరాబాద్ డైరెక్ట్ బస్సులు నడపాలని అలాగే చిట్యాల నార్కెటపల్లి రూట్లో బస్సులు నడపవాల్సిందిగా వేడుకుంటున్నారు.సమయానికి ఆర్టీసీ బస్‌లు రాక చదువుకునే విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు మునుగోడుకు అధిక సంఖ్యలో బస్‌లు నడపవలసిందిగా కోరుతున్నారు.

# శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి  అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కమ్మవారు సామాజికంగా చైతన్యవంతులు కావాలి

## సిడి రవికుమార్, మువ్వ అరుణ్ కుమార్



హాలియా, మేజర్‌న్యూస్ : కమ్మవారు సామాజికంగా చైతన్యవంతులు కావాలి, ముందు ఉంటూ సంకటితంగా పనిచేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, కమ్మ సంఘం రాష్ట్ర ఉపఅధ్యక్షుడు మువ్వా అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం హాలియా లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో కమ్మ సంఘం హాలియా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొని మాట్లాడుతూ మనవారు కష్టపడే తత్వం కలిగి భూమిని నమ్ముకొని విన్నత్వ పంటలు సాగు చేయటంతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పేర్కొన్నారు. సంఘంలోని పేదవారిని ఆదుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఒకరికొకరు పరస్పరం చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు. అనంతరం అనుముల నూతన మండల అధ్యక్షుడిగా రావిళ్ళ చెన్నయ్య, కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారిగా నారాయణరావు, పట్టణ అధ్యక్షులుగా కోటా శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోటపాటి మధుబాబు, ఇతర కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి పేలపూడి బాలకృష్ణ సభాధ్యక్షుడిగా వ్యవహరించగా కార్యక్రమంలో పెద్దలు చేకూరి హనుమంతరావు, బండార్ ప్రసాద్, కోడే సతీష్ కుమార్, గోడపర్తి జానకిరామయ్య, పేలపోలు తిరుపతమ్మ, వెంకటరమణ చౌదరి, సాధినేని శ్రీనివాసరావు, చెరుకూరు సుబ్రహ్మణ్యం, మద్దుకూరి రాంబాబు, మేడిపల్లి మోహన్ రావు, ఉన్నంచిన వీరయ్య, రామకృష్ణ, రామ అవతారం, సూర్య నారాయణ, కూకట్ల రాము, ముసలయ్య, కిరణ్ కుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, డోన్‌మిక్, అనంతయ్య, వీర్రాజు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్త కుప్పలు



పేరుకుపోయిన చెత్త వద్ద సంచరిస్తున్న పశువులు.



చెత్తతో నిండిపోయిన డ్రైనేజీ

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీలో పలు ప్రాంతాలలో చెత్త ఎక్కడికక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు ఇబ్బందిగా మారింది. పట్టణంలో కూరగాయల మార్కెట్ వెనుక చెత్తతో, వ్యర్థ పదార్థాలతో  మురికి కాలువలు, వ్యర్థపదార్థాలతో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. మున్సిపాలిటీ వారు చెత్త ఎత్తకపోవడం వలన పశువులు, పందులు చెత్త కుప్పలపై సంచరిస్తూ ఉండడం వలన మరింత దుర్వాసన వస్తు ఈగలు, దోమలతోబాటసా రూలకు ఇబ్బందికరంగా మారింది. చెత్తతో మురికి కాలువలు సైతం నిండిపోయి ఉన్నాయి. ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్ వెనుక బజారులో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సామాజిక కార్యకర్త  ఎండి మజ్‌హర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# మానవత్వం చాటుకున్న బాల్ద శ్రీశైలం



భువనగిరి, మేజర్ న్యూస్ : నేటి ఈ ఆధునిక యుగంలో, బంధం, బంధుత్వాలకు దూరమవుతున్న ఈ రోజులలో, నేను ఉన్నాను నా వంతు సహాయంగా అని ముందుకు వచ్చిన మోట కొండూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం, అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వంగాల మల్లేష్ గౌడ్, జయమ్మ ద్వితీయ పుత్రికకు తన వంతు సహాయంగా బియ్యాన్ని అందించినారు. ఈ సందర్భంగా బాల్డ శ్రీశైలం మాట్లాడుతూ రాజకీయాలు, కులమతాలకు అతీతంగా నిరుపేదలకు తన తోచిన సాయం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల అశోక్. యూత్ కాంగ్రెస్ నాయకు. యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్. బాల్డ సిద్ధులు. ఆలేటి ఉమేష్. పోతుగంటి చందు.తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గారుకుంట తండాలో హెచ్‌ఎన్‌ఎస్, లయన్స్‌క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంను మంగళవారం నిర్వహించడం జరిగింది. వైద్య శిబిరంలో వైద్యులు 110 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా 36 మందిని కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించారు. కార్యక్రమంలో ఆప్తా మాలజిస్ట్ బంగారు స్వాతి, క్యాంపు ఆర్గనైజర్  బాణాల వీరేందర్‌చారి, హెచ్‌ఎన్‌ఎస్ బ్రదర్స్ సభ్యులు, నిర్వాహకులు గుగులోతు నరేందర్‌నాయక్, బచ్చులకూరి కోటయ్య,  బానోతు రవీందర్, గుగులోతు వెంకట్రామ్‌నాయక్, రవి,చిన్ని పాల్గొన్నారు.

